# ఉత్సాహముగా ఇచ్చువానిని దేవుడు ప్రేమించును

## (God Loves a Cheerful Giver)

**లేఖన భాగం:** 2 కొరింథీ. 8:1-9:15.

## ఉపోద్ఘాతం

1. ఒక సందర్భం కోసం సంఘసభ్యులు ఇవ్వడాన్ని గూర్చిన ఉదాహరణలు. *కొయినోనియా* అనేది *కొయినాస్* అనే గ్రీకు పదంలో మూలాన్ని కలిగియుంది. దాని అర్థం ఏమిటంటే **సమిష్టి.**
   - ఎ. మొట్ట మొదటి సంఘం వారు తమ ఆస్తిపాస్తులను **సమిష్టిగా** పంచుకున్నారు (అపొ. కార్య. 2:44; 4:32). యెరూషలేములోని సంఘం అన్నిటిని **సమిష్టిగా** కలిగియుందని ఈ లేఖనాల నుండి మనం అర్థం చేసుకుంటున్నాం, భౌతికమైన వాటిని కలిగియున్నవారు అవసరతలో ఉన్నవారికి వాటిని పంచారు (అపొ. కార్య. 4:32-5:1).
     1. ఈ కార్యక్రమం సంఘంలోని నాయకులచేత నిర్వహించబడి నియంత్రించబడేది. కొంత సమయం వరకూ ఈ నాయకత్వంలో అపొస్తలులు ఉన్నారు (అపొ. కార్య. 4:35).
     2. ఈ కార్యక్రమానికి సహాయం చేయడానికి సంఘ నాయకులు కొంత మంది సభ్యుల బృందాన్ని నియమించారు (అపొ. కార్య. 6:1-6).
   - బి. క్రైస్తవులనేకమంది యెరూషలేము నుండి చెదిరిపోయిన తర్వాత భౌతిక మరియు ఆత్మీయ సంగతులను రెండింటిని పంచుకునే సూత్రం ఇంకా సాధకం చేయబడుతూనే ఉంది. వారు తమ స్వంత కాపరులతో వివిధ ప్రాంతాలలో క్రీస్తు శరీరాలను రూపొందించారు (అపొ. కార్య. 8:1-3; 14:23). రాజైన యేసు అపొస్తలులచేత పెద్దలకు నాయకత్వపు నడిపింపును ఇచ్చాడు (అపొ. కార్య. 20:7, 28-30; ఫిలిప్పీ. 1:1).
   - సి. ప్రకటించేవారు (Preachers) ఎన్నడూ సంఘాలపై అధికారాన్ని కలిగి యుండలేదు. ప్రకటించేవారిని గూర్చిన మిథ్య ఉత్పన్నమయ్యేలా చేసిన, మనం నేడు తప్పక వ్యవహరించాల్సిన ఆలోచనా తీరు 1 కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలలో పౌలు సరిచేయాలని చూస్తున్న విభజన సమస్యలో ఆధారాన్ని కలిగియుంది. క్రొత్త నిబంధనలో మనకు తెలియజేయ బడిన సంఘం ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన చారిత్రాత్మక సందర్భాన్ని సరిగా దృష్టించడానికి అపొస్తలత్వపు అధికారాన్ని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. తిమోతి, తీతు, సీల మరియు ఇతరులు ప్రకటించారు (ఉపదేశించారు); అయినా సరే, వారికేదైనా సంఘాలపై అధికారం ఉందంటే, అది **అపొస్తలుడైన** పౌలు చేతనే ఇవ్వబడింది (1 కొరింథీ. 4:17; 2 కొరింథీ. 2:13; 7:6, 7; 8:22-24).
   - డి. భౌతికంగా పంచుకోవడం అత్యవసర సందర్భాలలో మాత్రమే సాధకం చేయబడింది (రోమా 15:27).
     1. రోమా సామ్రాజ్యంలో కలుగబోయే తీవ్రమైన కరువును గూర్చి అగబు ప్రవచించాడు (అపొ. కార్య. 11:29-30).
     2. యెరూషలేములోని పరిశుద్ధుల ప్రత్యేక అవసరతను గూర్చి పౌలు మరియు అతని బృందం సంఘాలకు చెప్పారు. అతడు తన అపొస్త లత్వపు అధికారాన్ని బట్టి ఈ అవసరతకు సహాయం చేయడానికి వివిధ సంఘాలను ప్రోత్సహించాడు (1 కొరింథీ. 16:1-3; 2 కొరింథీ. 8:1).
     3. ఇది కొనసాగే కార్యక్రమం గనుక, ప్రభువురాత్రి భోజనాన్ని తినడానికి సంఘాలు సహవసించడానికి కూడుకునే వారంలోని మొదటి రోజున ఇవ్వడం అనేది పోగుచేయబడేది (1 కొరింథీ. 16:2-4; అపొ. కార్య. 20:7).
2. బోధకులు మరియు ఉపదేశకులకు సహాయం.
   - ఎ. పేతురుకు, యాకోబుకు మరియు వారి కుటుంబాలకు సంఘాలు సహాయం చేసాయి (1 కొరింథీ. 9:5).
   - బి. ఒక బోధకునికి గాని ఉపదేశకునికి గాని సహాయం చేయడానికి సూత్రం ఏమిటంటే; "నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయకూడదు" (ద్వితీయోప. 25:4; 1 కొరింథీ. 9:7-12; 1 తిమోతి 5:17). 4వ భాగంలో, మూడో పాఠాన్ని చూడండి.
   - సి. కొరింథీ సంఘం ఎవరో ఒకరికి సహాయం చేసింది (1 కొరింథీ. 9:12).
   - డి. ఫిలిప్పీ సంఘం పౌలుకు కొద్దిగా సహాయం చేసింది (ఫిలిప్పీ. 2:25; 4:14-19). ఫిలిప్పీ. 4:14లో సున్‌కొయినోనియో అనే గ్రీకు పదం "పాలుపుచ్చుకొనుట"గా తర్జుమా చేయబడింది ("సున్" అంటే తో అని అర్థం).
   - ఇ. ఒక బోధకునికి సహాయం చేయడానికి స్పష్టమైన కారణం. "వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్య వలెను" (గలతీ. 6:6).
3. 1 తిమోతి 5:3-16లో తెలియపర్చబడిన "విధవరాండ్ర అవసరత"కు సహాయం చేసే ఉపకార కార్యక్రమం అనేది ప్రతి సంఘం కొరకు ఉంది. సభ్యులలో అవసరత ఉంటే ప్రతి సంఘం దీనిని తప్పక సాధకం చేయాలి.

4. సంఘం కొరకు క్రైస్తవులు డబ్బును గాని లేదా ఇతర విలువైన వాటిని గాని ఇచ్చే దైవికంగా నియమించబడిన ఏ ఇతర కార్యక్రమాలు లేవు. లోక ప్రణాళికల కొరకు అత్యవసరంగా ఇవ్వడం అనేది సంఘం కోసం లేఖనాలలో తెలియజేయ బడలేదు; అయినా సరే, ఇది ప్రతి ఒక్కరి కోసం మినహాయింపబడలేదు. మంచి సమరయుని గూర్చిన ఉపమానాన్ని చూడండి (లూకా 10:30-37). క్రైస్తవులు తమ స్వంత కుటుంబ ప్రత్యుపకారానికి సంబంధించి జాగ్రత్త తీసుకుంటారు (1 తిమోతి 5:4).

ఇతరులకు సహాయం చేయడానికి వ్యక్తిగతంగా ఇచ్చేవారి కోసం ఉన్న ఆత్మీయ ఎదుగుదల సూత్రాన్ని అర్థం చేసుకోవడమే **ఈ పాఠం యొక్క ఉద్దేశం.**

## పాఠం

మొదటి శతాబ్దంలో ఉన్న సంఘం యొక్క ప్రత్యుపకార కార్యక్రమాల ఉపోద్ఘాతంలోని సంఘటనల పరంపరను దయచేసి గమనించండి:

మొదటిది. అక్కడ సంఘసభ్యులకు స్పష్టమైన అవసరత ఉంది (అపొ. కార్య. 2:45).

రెండవది. ఇవ్వడం అనేది స్వయంగా ఎవరికి వారుగా చేయాల్సిన కార్యక్రమం (అపొ. కార్య. 5:4).

మూడవది. సంఘ నాయకులు ఇవ్వబడిన దానిపై అధికారాన్ని తీసుకున్నారు (అపొ. కార్య. 4:36, 37).

నాలుగవది. దాతృత్వాన్ని పారదర్శకంగా మరియు న్యాయవంతంగా పంచిపెట్టడాన్ని నిర్వహించటానికి కొంత మంది క్రైస్తవులకు సంఘ నాయకులు అధికారాన్ని నియమించారు (అపొ. కార్య. 6:1-4).

క్రీస్తునందున్న దేవుని సంఘంలోని ప్రతివ్యక్తి ఇచ్చే కార్యక్రమం కోసం చట్టబద్ధమైన ప్రణాళికను అభివృద్ధి పరచడం ఈ పాఠం యొక్క ఉద్దేశం కాదు (1 కొరింథీ. 1:2; 1 థెస్స. 2:14). యేసుక్రీస్తు తన సంఘాన్ని దైవిక సూత్రాల మీద నిర్మించాడు. అపొస్తులుల కార్యములలో సంఘం అభివృద్ధి చెందినట్లుగా సంఘమును గూర్చి అధ్యయనం చేయుటచేత ఆ దైవిక సూత్రాలు తప్పక అర్థం చేసుకోబడాలి (మత్తయి 16:16-19). సూత్రాల వివరాలను మనం అర్థం చేసుకోవడానికి పత్రికలు సహాయం చేస్తాయి (2 కొరింథీ. 9:10-15). ఆయన జ్ఞానంలో, నేడు మనకు సూచనలివ్వటానికి దేవుడు నిర్ణయించుకున్న మార్గం ఇదే. యేసు సువార్తలలో ప్రణాళికలు మరియు కృపలను గూర్చి ప్రకటించాడు. అవి అపొస్తులుల కార్యములలో వాస్తవాలయినవి. సూత్రాలు మరియు ఆత్మీయ కార్యక్రమాలు పత్రికలలో తెలియజేయబడ్డాయి. ఈ సమాచారమంతా కొరింథీ దృశ్యములో సమస్యను పరిష్కరించు నాటకములో సాధారణముగా పొందుపరచబడినది.

ఉదాహరణకు, సువార్తలలో యేసు తన సంఘమును -సంఘములను కాదు -కేవలం ఆయనది, కడతానని చెప్పాడు. అపొస్తులుల కార్యములలో దానిని కొన్ని అభ్యాసాలతో కలిపి, అది ఎప్పుడు ఎలా జరుగుతుందో లూకా చెప్పాడు. యేసు దేవుని కొరకు నిర్మించిన సంఘము యొక్క వేదాంతము, నీతిసూత్రాలు, అభ్యాసాలు పత్రికలలో వివరించబడినవి. ఆయన ఇంకొక మార్గంలో సూచనలివ్వడు (గలతీ. 1:8-10). కొరింథీయుల విభజనను గురించి క్లోయె యింటివారు పౌలుకు తెలియ జేసినప్పటి నుండి ప్రజలు మనుష్యుల చుట్టూ తిరుగుతూ వివిధ గుర్తులుగల బోర్డులతో మతశాఖలుగా విభజించబడేలా మనుష్య జ్ఞానము కొనసాగింది (కొరింథీ. 1:10, 25; 4:6-8).

పైన చెప్పబడిన వాటిలో మనం చూసే సూత్రాలు క్రింద విధంగా ఉంటాయి:

ఎ. సభ్యులు ఒక అవసరతతో గాని లేదా ఒక కార్యక్రమంతో గాని ఉన్నట్లు తెలియజేయబడనంతవరకూ "డబ్బు స్వీకరించటానికి బుట్ట" అందించబడేది కాదు.

బి. ఒక వ్యక్తి అతడు లేక ఆమె తాను న్యాయబద్ధంగా కల్గిన స్థితిలో ఉన్న డబ్బుగాని విలువైన సొత్తుగాని ఇవ్వడానికైనా లేదా దాచుకోవడానికైనా నిర్ణయం వారిదే. వారు ఇతర ప్రజల ప్రభావానికి వేరుగా ఒక సహేతుకమైన నిర్ణయాన్ని తప్పక తీసుకోవాలి.

సి. ఒక్కసారి ఆ బహుమానం సంఘానికి ఇవ్వబడిన తర్వాత, చందా పోగు చేయడానికి సంఘ నాయకులు ఉద్దేశించిన కార్యక్రమం ప్రకారం దానిని ఉపయోగించాల్సిన బాధ్యత వారిదే.

డి. పోగు చేయబడటం మరియు పంచటం అన్నీ సంఘానికి అలాగే ప్రపంచానికి తెలిసిన కార్యక్రమముగా ఉంటే అది పారదర్శకంగా ఉండాలి. (అపొ. కార్య. 6:3-6; 2 కొరింథీ. 8:16-23).

పైన చెప్పబడినవన్నీ సంఘం ఇచ్చే కార్యక్రమం కొరకు ఎంత కష్టం అయినా ఇది యేసు ఇచ్చే కార్యక్రమం వైపు నుండి చూస్తే తక్కువ విలువగలది. మొట్ట మొదటిగా అవి దేవుని చిత్తం మరియు దేవుని జ్ఞానానుసారంగా ఏర్పాటు చేయబడ్డాయి కాబట్టి పైన చెప్పబడిన సూత్రాలు కష్టమైనవే. దేవుని చిత్తాన్ని మరియు జ్ఞానాన్ని మన స్వంత జ్ఞానం కోసం ప్రక్కన పెట్టడం దేవదూషణకు దగ్గరగా ఉంది. దేవుని చిత్తం ఉత్తమమయినది, అనుకూలమయినది, సంపూర్ణమునైయున్నది (రోమా 12:2). ఆయన జ్ఞానం "మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధాన కరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునై యున్నది"

(యాకోబు 3:17). రెండవదిగా, "ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము" (1 తిమోతి 6:10). కాబట్టి ఈ సూత్రాలు కష్టమైనవి . డబ్బును పోగుచేసి పంచడానికి ఒక హెచ్చైన పారదర్శక కార్యక్రమాన్ని సంఘానికి మన ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా అనుగ్రహించాడు. పైన చెప్పబడిన సూత్రాలు కష్టమైనవి ఎందుకంటే, ఇతర పద్ధతులు సభ్యుల నమ్మకాన్ని పొందవు; అయితే, చాలా సందర్భాల్లో సంఘం చేత జరిగించ బడాల్సిన కార్యకలాపాలు లౌకిక సంబంధమైన బోర్డుల చేతుల్లో పెట్టబడుతున్నాయి. సంఘ నాయకుల నమ్మకత్వంలోగల కొరతతో పాటు సంఘ ఆర్థిక కార్యక్రమాన్ని చూసే వారి అసమర్థతను బట్టి ఇలా జరుగుతుంది.

అపొస్తలుడైన పౌలు అకయలోని సంఘాల నుండి ధనాన్ని స్వీకరించలేదు, కారణం "బ్రతకడానికి పని చేయాల్సిన అవసరత లేదు" అనే హక్కును అతడు కలిగియుండ లేదని కాదు, లేదా అతనికి డబ్బు అవసరత లేదని కాదు (1 కొరింథీ. 4:11; 9:6). ఎవరో ఇలా చెప్పియుండవచ్చు, "పౌలు తన స్వంత లాభం కోసం సొత్తును పోగుచేసుకుంటున్నాడు" (2 కొరింథీ. 12:14-18). ఒక ఆసక్తికరమైన విషయం, స్థానిక సంఘం నుండి ఏ విధమైన సహాయం లేకుండా పౌలు రెండు సంవత్సరాలకు పైగా రాజ్యాన్ని బోధించి ప్రకటించిన ఎఫెసు నుండి 1 కొరింథీ పత్రికను వ్రాసాడు (అపొ. కార్య. 20:32-35). స్పష్టమైన కారణం ఏదైనా సరే, అతడు వారి సొత్తును అంగీకరించలేదు. ఏదో విధంగా డబ్బు అనేది అతని పరిచర్యపై ఒక నీడను పరిచింది. అతడు తనకు మరియు తన తోటి పని వారికి సహాయం చేయడానికి తన స్వంత చేతులతో పని చేయడంచేత ఆ నీడను తొలగించుకోవడానికి అతడు ప్రయత్నిస్తున్నాడు (2 కొరింథీ. 11:7-12).

దేవుని సంఘంలో ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని ప్రాముఖ్యమైన సంగతుల కొరకైన ఈ పాఠం యొక్క వాక్య భాగాన్ని పరిశీలిద్దాం.

**2 కొరింథీ. 8:1-5.** నిరు పేదలైన ప్రజలకు కూడా ఇవ్వడం అనేది దేవుని యొద్ద నుండి వచ్చే కృప. యెరూషలేములో అవసరతగల పరిశుద్ధులకు ఇవ్వడానికి పౌలు చేత గాని అతని తోటి వారి చేత గాని మాసిదోనియవారు ప్రేరేపించబడలేదు, వారికి వారే ప్రోత్సాహించుకొన్నారు. వారు తమ శక్తికిమించి ఎలా ఇవ్వగలిగారు? అతడు వివరించాడు, "మొదట ప్రభువునకు, దేవుని చిత్తము వలన మాకును, తమ్మును తామే అప్పగించుకొనిరి" 5వచనం. ఏది ప్రాముఖ్యంగల సంగతి -ఒకడు తనను తాను అప్పగించుకోవడమా" లేదా "దేవుని చిత్తాన్ని జరిగించడమా?" వీటిని ఒక క్రైస్తవుని జీవితంలో వివిధ తత్వాలుగా పౌలు చూసినట్లు కనబడుతున్నాడు. కార్యక్రమాన్ని జరిగించడం అనే వాస్తవం తర్వాత ఒకడు తనను అప్పగించుకోవడం మరియు దేవుని చిత్తాన్ని జరిగించడం ఒకటిగా మారతాయి; అయినా సరే, ఒకడు తనను తాను అప్పగించుకోవడం అనేది చాలా శక్తివంతమైన నిర్ణయం. అది దేవుని చిత్తం అని మనం నమ్మనంత వరకూ ఒక క్రైస్తవునిగా మనం మనల్ని దేనికీ అప్పగించుకోము; అయినా సరే, అది దేవుని చిత్తము కాబట్టి దానిని ఊరకనే చేయడం అనేది ఒకడు తనను తాను అప్పగించుకోవడం కంటే తక్కువ సమర్పణను తీసుకుంటుంది. పౌలు ఆలోచనా విధానాన్ని మనం వెంబడిస్తుండగా మనం మన మనస్సును ఈ ఆలోచనకు తెరచి ఉంచుదాం.

**8:6, 7.** యెరూషలేములోని పేద పరిశుద్ధులకు సహాయం చేయు కార్యక్రమానికి పౌలు ఒక మాటను తగిలించాడు. అతడు దీనిని " దాతృత్వంగల కృప" అని పిలిచాడు. మాసిదోనియ వారు ఆహార అవసరతలోను, వస్త్రాల అవసరతలోను మరియు నివాస అవసరతలోను ఉన్నారు, కాని వారు తమ లోతైన కరువును స్వీకరించారు. జీవితంలో ఒక్కసారి మన స్థితిని మనం అంగీకరిస్తే నొప్పి తక్కువగా ఉంటుంది. వారు క్రైస్తవులుగా మారిన సమయంలో బానిసలైయున్న క్రైస్తవులను పౌలు హెచ్చరించాడు (admonised) "చింతపడవద్దు." అతని సలహా ఏంటంటే, జీవితంలో హెచ్చైన విలువలకు కదలి వెళ్లటమే అంటే యేసుక్రీస్తు పరిచర్యకు బానిసగా ఉండటం (1 కొరింథీ. 7:21, 22). మాసిదోనియ క్రైస్తవులు తమ శరీరాల కోసం ఆహారం కంటే ఎక్కువగా తమ ఆత్మల కోసం దేవుని కృపను కోరారు. 2 కొరింథీ. 7:6-16లో తీతు చెప్పినట్లుగా కొరింథీయులు తమ ఆత్మీయ ఎదుగుదలలో గొప్ప అడుగులు వేస్తూ అభివృద్ధి పొందారు. "మీరు ప్రతి విషయములో, అనగా విశ్వాసమందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్తయందును మీకు మా యెడలనున్న ప్రేమయందును ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో **ఆలాగే మీరు ఈ కృపయందు కూడా అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి"** (2 కొరింథీ. 8:7). వారు తమ ప్రేమను పౌలు పట్ల మరియు అతనితో ప్రయాణం చేసే వారి పట్ల వ్యక్తపరిచారు; అయినా సరే, మాసిదోనియ వారు "ఈ కృపయందు అభివృద్ధి" పొందిన చోటుకి కొరింథీయులు రావాల్సి వుంది. వారు ఎరుగని క్రైస్తవులకు మరియు వారికి సేవ చేయని క్రైస్తవులకు ఇవ్వడానికి వారు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. గనుక, అతడు మాట్లాడేది కృప ఎలా అవుతుంది? మన ధనం ఇచ్చివేయడం కృప ఎలా అవుతుంది? మనం నేర్చుకుందాం.

**8:8, 9.** "ఆజ్ఞాపూర్వకముగా మీతో చెప్పుట లేదు." ఈ మాట బహుశా యూదా సభ్యుల కనుబొమలను పైకి లేపియుండవచ్చు, ప్రభువు కోరుతున్న ఇతర అర్పణలు వుండగా వారు సంపాదించిన దానిలో పదో వంతుతో ప్రారంభించి ఈ మొత్తానికి కలపడంలో వారు అలవాటుపడ్డారు (ద్వితీయోప. 14:22). అలాగే "ఇది వారంలో మొదట రోజు గనుక, నేను తప్పకుండా సంచిలో ఏదో ఒకటి వేయాలి" అని అనుకునే క్రైస్తవులు ఆసక్తి చూపేలా చేస్తుంది. వచ్చిన కానుకలు ఆర్థిక ప్రణాళికకు సరి పోనప్పుడు కొంత మంది సంఘ నాయకులు చట్టపరమైన యుక్తులను వాడటానికి ఇష్టపడతారు.

పౌలు గలతీయులను హెచ్చారించాడు, ''మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చుబడువారెవరో వారు క్రీస్తులోనుండి బొత్తిగా వేరు చేయబడి యున్నారు, కృపలో నుండి తొలగిపోయి యున్నారు'' (గలతీ. 5:4). తర్వాత అతడు ఇలా అన్నాడు, ''ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును.'' గలతీ. 5:6. ఇది క్రొత్త నిబంధనలోని జీవ నియమం. "అన్ని విషయములందు నాకు స్వాతంత్ర్యము" కలదని చెప్పిన మాట జీవ నియమానికి ఒక వివరణ(1 కొరింథీ. 6:12; 10:23; 9:21; రోమా 8:1, 2 గలతీ. 6:2). మోషే ధర్మశాస్త్ర విధులను నెరవేర్చటానికి క్రైస్తవులు స్వేచ్ఛ కలిగియున్నారు (రోమా 8:3, 4; గలతీ. 5:1). పౌలు అలంకారిక ప్రశ్న వేసాడు; "నేను స్వతంత్రుడను కానా?" (1 కొరింథీ. 9:1). ఇవ్వడం అనే దానిని "నీతి కార్యం"గా యేసు సూచించాడు మరియు ఇవ్వడానికి ఉన్న తలంపును గూర్చి హెచ్చరించాడు (మత్తయి 6:1-4). నేను వ్రాసిన, కొండ మీద ప్రసంగం అనే పుస్తకంలో 4వ భాగం, ఒకటవ పాఠం, ''దాతృత్వ హృదయపు కృప'' అనే పాఠాన్ని చూడండి. వెబ్‌సైట్‌లో కూడా ఈ పాఠాలు అందుబాటులో ఉన్నాయి, దయచేసి చూడండి: http://www.kingdomofchrist.info

మనం మన స్వంత స్వేచ్ఛా చిత్తాన్ని బట్టి ఏం ఇవ్వాలనుకుంటున్నామో అది తప్ప క్రైస్తవులు ఇవ్వాల్సిన అవసరం లేదని దీని భావమా? అవును పౌలు వ్రాస్తుంది దానిని గూర్చే. వాస్తవానికి ఇవ్వడం అనేది పొందే వారికి కృప, కాని కార్యక్రమానికి ఉన్న గొప్ప బలం ఇచ్చేవానికే ఉంటుంది. ''పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము'' అపొ. కార్య. 20:35 అని యేసు చెప్పినట్లుగా ఉంటుంది. దీనికి విశ్వాసం మరియు ప్రేమ రెండూ కావాలి మరియు ఈ రెండూ ఎక్కువ అవసరం. తర్వాత పౌలు అన్నాడు, "ఆజ్ఞాపూర్వకముగా మీతో చెప్పట లేదు; ఇతరుల జాగ్రత్తను మీకు చూపుట చేత మీ ప్రేమ యెంత యథార్థమైనదో పరీక్షింపవలెనని చెప్పుచున్నాను'' (1 కొరింథీ 8:8). మాసిదోనియా వారిని మరియు యేసుక్రీస్తును మన ప్రేమలోని ప్రస్తుత బలానికి సరిపోల్చబడే వ్యక్తులుగా తెలియపర్చాడు.

మాసిదోనియ వారు తమ్మును తాము యేసు యొక్క అధికారానికి అప్పగించు కున్నారు. ఆ సమయంలో వారు దారిద్ర్యానికి గురైన జీవితాలను కలిగియున్నప్పటికీ వారు ఆ జీవితాలలోని వనరులను ఇచ్చారు. మాసిదోనియ వారివలె యేసు తన ఐశ్వర్యవంతమైన జీవితాన్ని తాత్కాలికంగా దారిద్ర్యానికి గురయ్యేలా అప్పగించుకున్నాడు. ఒక ధనవంతుడైన వ్యక్తి పేదవారికి ఇవ్వడం అనేది అంత సవాలుకరమైన దేమి కాదు. మనకు అవసరమైన వాటిని మరియు అవసరమొచ్చినప్పుడు మనం ప్రేమించే వారితో పంచుకోవడమే సవాలు. ప్రేమను (అగాపే) అభివృద్ధి పరచటానికి అవసరమైన ఒత్తిడి స్థాయి ఇదే. సరిపోల్చి చెప్పాలంటే, కండరాలను వృద్ధి చేసుకునే నిమిత్తం ఒక వ్యక్తి బరువులను ఎత్తాల్సిన అవసరం ఉంది. కొన్ని కండరాలు వృద్ధి చెందిన తర్వాత, మరిన్ని కండరాలను బలంగా చేయడానికి హెచ్చైన బరువు అవసరం అవుతుంది. ప్రేమ యొక్క అభివృద్ధి మన గుణానికి ఎలా బలమైనదో ఇచ్చేవానికి కృప అలా బలమైనది. మనకున్న పాతవి, మనకవసరం లేనివి లేదా కనీసం మనం కోరుకోనివి ఇవ్వడం అనేది మన స్వభావంలో ప్రేమను అభివృద్ధి పరచదు. "బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమలేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు'' (1 కొరింథీ. 13:3) అని పౌలు చెప్పాడు.

ప్రేమించడానికి నిర్ణయించుకోవడం మరియు ఆ తర్వాత ప్రేమను సాధకం చేయడం మాత్రమే ఒక క్రైస్తవుడు ప్రేమను బలపర్చుకోవడానికి ఉన్న మార్గం. అపొస్తలుడైన యోహాను చెప్పాడు, "ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీని వలన తెలిసికొనుచున్నాము'' 1 యోహాను 2:5,6. ''పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము'' అనే సూత్రంలో విశ్వాసానికి విధేయత చూపినప్పుడు "ప్రేమ సంపూర్ణం చేయబడటం" జరుగుతుంది (రోమా 1:5; 16:26).

దేవుని కుమారులను అభివృద్ధిపరచడానికైన యేసు పరిచర్య సిలువపై ఆయన మరణం కంటే ఎక్కువ అవసరమైంది (యోహాను 1:12). దేవుడు ప్రేమాస్వరూపి గనుక దేవుని కుమారులైన మనం మనలో ప్రేమను కలిగియుంటాం (లూకా 6:32-35;1 యోహాను 4:7, 8). తమ స్వంత పాపాలకు బానిసలైయున్న ప్రజలు తమ ఆత్మీయ మరణం నుండి రక్షించబడాల్సిన అవసరత ఉంది. యేసు తాను సిలువ మీద అర్పించబడిన సమయంలో మన పాప భారాన్ని ఎత్తడం ద్వారా ఆయన క్రైస్తవులను ధనవంతులుగా చేసాడు (2 కొరింథీ. 5:21). మన క్రొత్త జన్మ మనల్ని దేవుని కుమారులుగా చేయగలుగునట్లుగా మనం ఉండేటట్లు ప్రేమను అభివృద్ధి పరచుటకు ఇవ్వడం అనే కార్యక్రమాల ద్వారా ఆయన ఇప్పుడు మనల్ని నడిపిస్తున్నాడు (1 యోహాను 3:1, 2). మనం ఇలాంటి వారమే. దేవుని కుమారులము మరియు కుమార్తెలమైన మనం బయట నుండి ఏమీ ఆశించకుండా ఇవ్వడం ద్వారా మన హృదయాల్లో ప్రేమను అభివృద్ధి పరచుకుంటాము. మన గుణానికి మరియు మన వ్యక్తిత్వానికి మనం పొందేది ప్రేమ యొక్క బలము.

**8:10-12.** ఆహారం అవసరమైన కొంత మంది పరిశుద్ధులకు సహాయం చేయడానికి ఒక సంవత్సరం క్రితం కొరింథీ సంఘసభ్యులు తమ మనస్సులో నిర్ణయించుకున్నారు. వారేదో ఇచ్చారు, కాని అవసరత ఇంకా ఉంది. క్రైస్తవులు ఆకలితో వుండిరి. ''త్వరితమైన ఇష్టం'' అనేది సంపూర్ణం కాదు. ప్రేమించిడానికున్న ఆశ ప్రేమ కాదు. ఆకలితో ఉన్న పరిశుద్ధునికి సహాయం చేయడానికి లేదా నశించిన వారికి సువార్తను ప్రకటించడానికి మన సమయాన్ని, శక్తిని మరియు డబ్బును

ఇవ్వడం ద్వారా మనల్ని మనం విశాల పర్చుకోవడానికి మనం ఒక సహేతుకమైన నిర్ణయాన్ని తీసుకుంటాం. ఇది ఒక గొప్ప నిబద్ధత. క్రీస్తు శరీరమందున్న కార్యక్రమాలన్నిటిలో పాలు పొందటం క్రైస్తవులు అభివృద్ధి చెందుటకు ఒక మార్గమై యున్నది. అయినా సరే, ప్రేమ (అగాపే) గుణాన్ని అభివృద్ధిపరచుకొనుటకు మన "ఇష్టం" తప్పకుండా కార్యరూపంలో పెట్టబడాలి. మనం ఇతరులకు సరైన తలంపుతో అంటే దురాశ లేకుండా సహాయం చేసినప్పుడు, "మీరు ప్రతి విషయములో పూర్ణౌదార్యభాగ్యము గల వారగునట్లు, మీ నీతి ఫలములు వృద్ధి పొందించును. ఇట్టి ఔదార్యము వలన మా ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును" (2 కొరింథీ. 9:11). 2 కొరింథీ. 9:12-15లో పౌలు దీనిని గూర్చి మన కోసం పని చేసాడు. దేవుని యొక్క సార్వత్రిక సంఘం కోసం దేవుడు నియమించిన కార్యక్రమం ఇదే.

- తమ్మును తాము అప్పగించుకున్న ఒక ప్రాంతంలోని క్రైస్తవులు దేవుని ప్రజలున్న వేరే గుంపులోని పరిశుద్ధుల అవసరతను తెలుసుకుంటారు.
- ప్రతి క్రైస్తవుడు, "సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; **దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును**" (2 కొరింథీ. 9:7).
- "మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగియుంటే శక్తికి మించి కాదు గాని కలిమి కొలదియే యిచ్చినది ప్రీతికరమవును" (2 కొరింథీ. 8:12).
- కార్యక్రమం సంఘంకొరకు ఏర్పాటు చేయబడి క్రమ పద్ధతిలో తీసుకొని వెళ్లబడింది (1 కొరింథీ. 16:1, 2; 2 కొరింథీ. 9:5).
- కార్యక్రమంలోని ప్రతీ భాగం నాయకులచేత పారదర్శకంగా ఉంచబడుతుంది (2 కొరింథీ. 8:19-23).
- దేవుని యొక్క ఇచ్చే కార్యక్రమంలో ఉద్దేశం నాలుగు విధాలుగా ఉంది.
- 2 కొరింథీ. 9:12-15 నుండి వృద్ధి చేయబడిన చార్టు పైన ఉంది చూడండి.

1. పరిశుద్ధుల అవసరత తీర్చబడినది.
2. దేవుని స్తుతించటం, ఇచ్చువారికొరకు ప్రార్థించటం గ్రహీతలు మరియు ఇతరులు గమనిస్తారు.
3. ఇచ్చిన వారి పట్ల పుచ్చుకొన్నవారి హృదయాలు మృదువు చేయబడతాయి.
4. మన "స్వభావం"లో భాగంగా ఇచ్చువారు ప్రేమ (అగాపే)ను అభివృద్ధి పరచు కుంటారు.




## చర్చ కోసం ప్రశ్నలు

1. భౌతికమైన వస్తువులు ఇవ్వాల్సిన చోట సంఘం కోసం ఉన్న మూడు ప్రత్యేకమైన కార్యక్రమాలను పేర్కొనండి?
2. ఇచ్చుటకు చట్టబద్ధమైన విధానం క్రొత్త నిబంధనతో సంబంధం లేని విషయంగా ఎందుకు ఉంటుంది?
3. అపొస్తలుల కార్యములలోని సంఘం కొరకు ఉన్న యేసు యొక్క ఇచ్చే కార్యక్రమాన్ని గూర్చిన వృత్తాంతంలో వున్న సంఘటనల క్రమం క్రైస్తవులు అర్థం చేసుకోవడం ఎందుకని ప్రాముఖ్యం?
4. ధర్మకార్యములు మరియు బోధకునికి/ఉపదేశకునికి సంబంధించి క్రొత్త నిబంధనలో ఇవ్వడాన్ని గూర్చిన ప్రణాళిక ఎందుకని కష్టతరమైనది?
5. సంఘసభ్యులకు ఇచ్చేదాన్ని గూర్చి ప్రాముఖ్యమైన కోణాన్ని వివరించండి?
6. క్రొత్త నిబంధన సూత్రాల ప్రకారం ఇవ్వడంలో పాలుపొందడం సంఘంలోని పేద సభ్యులకు ఎందుకని ప్రాముఖ్యం?
7. మొదట నిన్ను నీవు అప్పగించుకోవటం అంటే ఏమిటో మీ అవగాహనను తెలియజేయండి?
8. కొరింథీ సంఘం వారు శ్రేష్టమైన వాటికి సంబంధించిన వారింతకు ముందే నెరవేర్చిన తమ జాబితాకు ఏం చేర్చాల్సిన అవసరత ఉంది?

9. “ఆజ్ఞాపూర్వకముగా మీతో చెప్పుటలేదు” అని పౌలు చెప్పిన మాట కొంత మంది సంఘసభ్యులు ప్రతిస్పందించేలా ఎలా కారణమయ్యింది?
10. ఒక క్రైస్తవుని భౌతిక వస్తువులను ఇవ్వడం కొరకైన చివరి నిర్ణయం ఎక్కడ అబద్ధమాడుతుంది?
11. కొరింథీ సంఘానికి మరియు ప్రస్తుతమున్న క్రైస్తవులకు ఆత్మీయ కొలత కోసం ఒక ప్రామాణికంగా మాసిదోనియ సంఘాన్ని మరియు యేసు క్రీస్తును పౌలు ఎందుకని “ఎత్తి” చూపాడు?
12. ఐశ్వర్యమున్న ఒక వ్యక్తి కంటే ఎక్కువ ఒక పేద క్రైస్తవుడు ఇవ్వడానికున్న మరింతన వాలు ఏమిటి? వారిలో ఎవరు ఎక్కువ ప్రయోజనాన్ని పొందుతారు?
13. ఇచ్చే విషయంలో మొదటి ప్రక్రియ ఏమిటి? ప్రేమగా వర్గీకరించుటకు ఈ ప్రక్రియ ఎందుకు అర్హత పొందలేదు?
14. “ప్రతి విషయములో పూర్ణౌదార్యభాగ్యము గలవారగునట్లు” అనే స్థాయికి ఒక క్రైస్తవుడు ఎప్పుడు అభివృద్ధి చెందుతాడు?
15. సంఘం యొక్క ఇచ్చే దైవిక కార్యక్రమంలో దేవుడు, ఇచ్చే వ్యక్తి మరియు పొందే వ్యక్తి ఏం పొందుతారు?